క్లుప్తంగా

'ఎరువుల కొరత లేదు'



బాలకృష్ణను సన్మానిస్తున్న సొసైటీ చైర్మన్ రమేశ్

పాపన్నపేట(తూప్రాన్): జిల్లాలో రైతులకు కొరత రాకుండా ఎరువులను అందుబాటులో ఉంచినట్లు తెలంగాణ పబ్లిక్ సెక్టార్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ చైర్మన్ మార్క్‌ఫెడ్ డిపో మేనేజర్ బాలకృష్ణ అన్నారు. గురువారం కొత్తపల్లి రైతు సేవ సహకార సంఘాన్ని సందర్శించి మాట్లాడుతూ.. మార్క్‌ఫెడ్ ద్వారా రైతులకు కావాల్సిన ఎరువులను తక్కువ ధరకు విక్రయిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బాలకృష్ణను సంఘం చైర్మన్ రమేశ్ సన్మానించారు. సేల్స్ మేనేజర్ తిరుపతి, చీకోడ్ సొసైటీ చైర్మన్ దత్తు తదితరులు ఉన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషి



మాట్లాడుతున్న శ్రీకాంత్‌గౌడ్

చిలప్‌చెడ్(నర్సాపూర్): గ్రామీణ స్థాయి నుంచే బీజేపీ బలోపేతానికి ప్రతీ కార్యకర్త కృషి చేయాలని మండల ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రం చిలప్‌చెడ్‌లో మండల బీజేపీ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయకుడు రఘువీరారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌గౌడ్ మాట్లాడుతూ.. బూత్‌స్థాయి నుంచి మండల స్థాయి వరకు పార్టీని బలోపేతం చేసేందుకు కచ్చితమైన ప్రణాళిక అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షుడు దశరథ్, ఉపాధ్యక్షుడు వెంకటేశం, జిల్లా ఎస్టీ మోర్చా ఉపాధ్యక్షుడు కిషన్‌నాయక్, అజ్జమర్రి మాజీ సర్పంచ్ నాగేశ్, సీనియర్ నాయకుడు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


అధిక మోతాదులో ఎరువుల వాడొద్దు



పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారి రాజ్‌నారాయణ

రామాయంపేట(మెదక్): అధిక మోతాదులో ఎరువుల వాడితే రైతులకు పెట్టుబడులు పెరుగడంతో పాటు పంటలకు చీడపీడల బాధ, వాతావరణ కాలుష్యం పెరిగిపోతుందని మండల వ్యవసాయ అధికారి రాజ్‌నారాయణ సూచించారు. గురువారం మండలంలోని లక్ష్మాపూర్‌లో వరిపంట చేలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన సమగ్ర ఎరువుల యాజమాన్యంపై రైతులకు అవగాహన కల్పించారు. పంటకు తెగులు సోకితే వ్యవసాయ అధికారుల సూచన మేరకే ఎరువులు వాడాలన్నారు. ఎరువుల వినియోగం పెరిగితే భూమిలో పంటకు మేలుచేసే సూక్ష్మజీవులు, పురుగులు, వానపాములు చనిపోవడంతో పాటు భూమిలో సేంద్రీయ కర్బణ పదార్థం తగ్గిపోయి, నేలలు చౌడుగా మారి పంట దిగుబడులు తగ్గుతాయని ఆయన పేర్కొన్నారు. ఆయనవెంట వ్యవసాయ విస్తరణ అధికారి సాయికృష్ణ, రైతులు పాల్గొన్నారు.

కనుల పండువగా లక్ష్మీనర్సింహస్వామి కల్యాణం



కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

చేగుంట(తూప్రాన్): మండలంలోని బీ.కొండాపూర్ లక్ష్మీనర్సింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం స్వామివారి కల్యాణం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు. 63వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలతో పాటు స్వామివారి కల్యాణం నిర్వహించినట్లు సర్పంచ్ బాలనర్సు తెలిపారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు రాజిరెడ్డి, ఎంపీటీసీ నవీన్, శ్రీనివాస్, ఉపసర్పంచ్ రమేశ్, ఆలయ ధర్మకర్తలు, అర్చకులు, గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

నర్సాపూర్: ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి చెప్పారు. గురువారం ఆయన పుట్టిన రోజును పురస్కరించుకొని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల పీఆర్‌టీయూ టీఎస్ యూనియన్ నాయకులు ఆధ్వర్యంలో ఆయన పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం వారు ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో సామ్యానాయక్, లక్ష్మీనారాయణ, ధన్‌సింగ్, చెన్న, చందర్, ఇంతియాజ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

అలసత్వం వహిస్తే కఠిన చర్యలు

కంటి వెలుగు శిబిరాలను పరిశీలించిన కలెక్టర్ రాజర్షిషా



రామాయంపేట(మెదక్): శిబిరాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్



పాపన్నపేట(మెదక్): కంటివెలుగు శిబిరాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ రాజర్షిషా

పాపన్నపేట(మెదక్): కంటి వెలుగు క్యాంపు నిర్వహణలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. మండల కేంద్రం పాపన్నపేటలో కంటివెలుగు శిబిరాన్ని ఆయన గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా క్యాంపు నిర్వాహకులను కంటి పరీక్షలకు సంబంధించిన వివరాలను ప్రశ్నించగా, గ్రామంలో 3490 మంది అర్హులు ఉండగా, ఇప్పటి వరకు 2320 మందికి పరీక్షలు నిర్వహించినట్లు సమాధానం తెలిపారు. వార్డుల వారీగా పర్యటించి, అందరు పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు కలెక్టర్ సూచించారు. గ్రామంలో 17, 18 ఏళ్ల వయసువారు ఎంతమంది ఉన్నారని ఎంపీఓ లక్ష్మ కాంతరెడ్డిని కలెక్టర్ ప్రశ్నించారు. దీంతో ఆయన సమాధానం చెప్పలేకపోయారు. సాయంత్రం లోగా వివరాలు సేకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ భీమయ్య, ఎంపీడీఓ జగదీశ్వరచారీ, ఎపీఓ స్వేత, సీహెచ్ఓ చందర్, సర్పంచ్ గురుమూర్తిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

తూప్రాన్: ప్రతీ ఒక్కరు కంటి పరీక్షలు చేసుకోవాలని ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ ఆనంద్ అన్నారు. మండలంలోని వెంకటరత్నాపూర్ గ్రామంలో కంటి వెలుగును సర్పంచ్ వెంకట్‌రాం రెడ్డి, మండల అధ్యక్షుడు బాబుల్‌రెడ్డి, బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు సత్యనారాయణగౌడ్‌లతో కలిసి ప్రారంభించారు. సుమారు 150 మందికి కంటి పరీక్షలు చేసి, కంటి అద్దాలు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రమేశ్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్: కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సాహిత్య రత్న ప్రజలను కోరారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులోని చైతన్యపురి కాలనీలో కంటి వెలుగు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. నాలుగు రోజుల పాటు వార్డులో కేంద్రం కొనసాగిస్తామని ఆమె చెప్పారు. ఇదిలా ఉండగా 9వ వార్డు కౌన్సిలర్ సునీతాబాల్‌రెడ్డి కేంద్రాన్ని పరిశీలించారు. ప్రజలకు నాణ్యమైన పరీక్షలు చేయాలని ఆమె అధికారులను కోరారు. కార్యక్రమంలో వార్డుకు చెందిన నాయకులు బాల్‌రెడ్డి, మున్సిపాలిటీ శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ మురళీ, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



తూప్రాన్: వెంకటరత్నాపూర్‌లో..

రామాయంపేట(మెదక్): కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్ సూచించారు. పట్టణ పరిధిలోని ఎనిమిదో వార్డులో గురువారం ఆయన కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్టి విజయలక్ష్మి, సహకార సంఘం చైర్మన్ బాదె చంద్రం, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు సరాపు యాదగిరి, మున్సిపల్ కౌన్సిలర్లు సుందర్‌సింగ్, అనిల్‌కుమార్, చిలుక గంగాధర్, దేమె యాదగిరి, ప్రగతి ధర్మారం పీహెచ్‌సీ డాక్టర్ హరిప్రియ, బీఆర్‌ఎస్ నాయకులు చంద్రపు కొండల్‌రెడ్డి, దేవుని రాజు, చింతల యాదగిరి, సరాపు శ్యాం, హైమద్, బొందుగుల రాజు, కృష్ణగౌడ్, మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

చిలప్‌చెడ్(నర్సాపూర్): కంటివెలుగును ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ శశిప్రభ అన్నారు. గురువారం ఆమె మండల పరిధిలోని గంగారం గ్రామంలో కొనసాగుతున్న కంటివెలుగు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా శశిప్రభ మాట్లాడుతూ.. మండలంలో ఇప్పటి వరకు సుమారు 2,800 వరకు కంటి పరీక్షలు నిర్వహించి, 311 మందికి కంటి అద్దాలు పంపిణీ చేశామన్నారు. మరో 615 మందికి అద్దాలు ఆర్డర్ ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ శ్యాంకుమార్, సర్పంచ్ మమత, ఉపసర్పంచ్ సుధీర్‌రెడ్డి, కార్యదర్శి ప్రశాంతి, వైద్యారోగ్య సిబ్బంది విజేత, వినీష్, శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నర్సాపూర్: కంటి వెలుగు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మెడికల్ ఆఫీసర్

చేగుంట(తూప్రాన్): మండలంలోని వ డి యారం గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని గురువారం ఎంపీపీ మాసుల శ్రీనివాస్ ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచు తిరుమల, ఎంపీటీసీ లక్ష్మి రమేశ్, ఉపసర్పంచ్ యాదగిరిగౌడ్, డాక్టర్ అనీల్ కంటివెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

కొల్చారం(నర్సాపూర్): మండల కేంద్రం కొల్చారంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ ఉమాదేవి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ గణేశ్ రెడ్డి, కొల్చారం పీహెచ్‌సీ డాక్టర్ రమేశ్, పంచాయతీ కార్యదర్శి అంజయ్య, కారోబార్ ప్రభాకర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని జంగరాయి తండాలో నిర్వహిస్తున్న కంటివెలుగు శిబిరాన్ని బీఆర్‌ఎస్ మండల రాజు తదితరులు పరిశీలించారు.

ఉపాధిహామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి



కొడిపల్లి(నర్సాపూర్): పనులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ శ్రీనివాస్



పెద్దశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలో..

పెద్దశంకరంపేట(మెదక్): ఉపాధిహామీ పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ రఫీఖ్ ఉన్నీసా అన్నారు. గురువారం మండల పరిధిలోని బుజ్రాన్‌పల్లి, గోపనివెంకటాపూర్, టెంకటి, కమలాపూర్, కే.వెంకటాపూర్ శివాయిపల్లి తదితర పంచాయతీల పరిధిలో ప్రారంభమైన ఉపాధిహామీ పనులను ఆమె పరిశీలించారు. దీంతో పాటు టెంకటిలో అంగన్‌వాడీ కేంద్రం, కమలాపూర్‌లో నర్సరీ పనులను పరిశీలించారు. నర్సరీల నిర్వహణలో జాగ్రత్తలు తీసుకోవాలని, మొక్కలు ఎండిపోకుండా చూడాలని గ్రామ కార్యదర్శులు, సర్పంచ్‌లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ సుధాకర్ తదితరులు ఉన్నారు.

కొడిపల్లి(నర్సాపూర్): మండలంలోని ధర్మాసాగర్‌లో ఉపాధిహామీ పనులను ఎంపీడీఓ శ్రీనివాస్ పరిశీలించారు. గురువారం ధర్మాసాగర్ చెరువులో కూలీలు పూడికతీత పనులు నిర్వహిస్తుండగా, పనులను పరిశీలించి, కూలీలకు గిట్టుబాటు కూలీవచ్చేలా మార్కింగ్ చేసి, కొలతల ప్రకారం పనులు చేయాలని తెలిపారు. అన్ని గ్రామాల్లో ఉపాధిహామీ కూలీలకు పనులు కల్పించాలని చెప్పారు. కూలీ పని అడిగిన ప్రతి ఒక్కరికి పనులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్, ఫీల్డ్ అసిస్టెంట్ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీరామచంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ఠ



విగ్రహ ప్రతిష్ఠలో నాయకులు, భక్తులు

నర్సాపూర్ రూరల్: మండలంలోని లింగాపూర్‌లో శ్రీరామచంద్రస్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం గణపతి పూజ, గురుపూజ, గోపూజ, వేదపారాయణం, దేవత మూలమంత్ర అనుష్టానం, గణపతి యాగం, నవగ్రహ హోమం, శ్రీరామ మూలమంత్ర హవనం, మధ్యాహ్నం ధాన్యాధివాసం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సింగాయపల్లి గోపి, నర్సాపూర్ అసెంబ్లీ బీజేపీ కన్వీనర్ వాల్దాస్ మల్లేశ్ గౌడ్, జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు శంకర్, నర్సాపూర్ పట్టణ అధ్యక్షుడు అంజనేయులుగౌడ్, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి మల్లేశం, భాస్కర్, రామాలయ ధర్మకర్త రామచంద్ర, ట్రస్ట్ చైర్మన్ చంద్రకాంత్, కమిటీ సభ్యులు నరేశ్, రవి, బాణావత్ నరేశ్, ఆంజనేయగౌడ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

బీజేపీ సమావేశాలను విజయవంతం చేయాలి

కొడిపల్లి(నర్సాపూర్): ఈనెల 10 నుంచి 25 వరకు గ్రామాల్లో కార్నర్ సమావేశాలను నిర్వహించి, కేంద్ర ప్రభుత్వ పథకాలు తెలియజేయాలని బీజేపీ మండల ఇన్‌చార్జి, నర్సాపూర్ మున్సిపాలిటీ కౌన్సిలర్ రాజేందర్ తెలిపారు. గురువారం కొడిపల్లిలో మండల బీజేపీ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు రఘువీరారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు రాజేందర్, మండల అధ్యక్షుడు రాకేశ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పీఆర్టీయూ అవతరణ దినోత్సవం



అల్లాదుర్గం(మెదక్): జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం



పాపన్నపేట(మెదక్): రిటైర్డ్ ఉద్యోగులను సన్మానిస్తున్న నాయకులు

అల్లాదుర్గం(మెదక్): అల్లాదుర్గం ఎంఆర్‌సీ కార్యాలయం వద్ద గురువారం పీఆర్టీయూ అవతరణ దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. మండల పీఆర్‌టీయూ శాఖ ఆధ్వర్యంలో మండల శాఖ అధ్యక్షుడు జనార్దన్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 317 జీఓ ప్రకారం టీచర్ల బదిలీ చేపట్టిలా పీఆర్‌టీయూ కృషి చేసిందన్నారు. ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యల సాధన కోసం నిరంతరం పోరాటం చేసిన ఘనత పీఆర్‌టీయూదేనన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండల ప్రధాన కార్యదర్శి రంజానాయక్, కాంప్లెక్స్ హెచ్‌ఎం ధనుంజయ్య, కిష్టయ్య, సత్యనారాయణ, నాగరాజు, నాగభూషణం, స్వప్న, దుర్గాగౌడ్, అంజనేయులు, రాజు, నామ్య, రాజ్‌కుమార్, రమేష్, భాగ్యలక్ష్మి, ఈశ్వర్, పాల్గొన్నారు.

పాపన్నపేట(మెదక్):మండల కేంద్రం పాపన్నపేటలో పీఆర్టీయూ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల శాఖ అధ్యక్షుడు మాధవరెడ్డి పీఆర్టీయూ జెండాను ఎగురవేసి, రిటైర్డ్ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రాజుతో పాటు పలువురు సంఘం జిల్లా బాధ్యులు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఏఎన్‌ఎంల ముందస్తు అరెస్ట్

తూప్రాన్: తమ డిమాండ్‌ల సాధన కోసం అసెంబ్లీ ముట్టడి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ప్రభుత్వ ఆస్పత్రుల్లో విధులు నిర్వర్తిస్తున్న రెండవ ఏఎన్‌ఎంలు తరలి వెళ్లకుండా ముందస్తుగా పోలీసులు గురువారం తెల్లవారుజామున వారిని అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్ తరలించారు. ఈ సందర్భంగా ఏఎన్‌ఎంలు శ్యామల, విజయలక్ష్మి, రేణుక, చంద్రకళ, వెంకటలక్ష్మి మాట్లాడుతూ.. తమ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా పట్టించుకోవడంలేదన్నారు. ప్రభుత్వం స్పందించి తమ డిమాండ్లను వెంటనే పరిష్కారించాలన్నారు. సాయంత్రం వారిని వదిలిపెట్టామని ఎస్ఐ సురేశ్ కుమార్ తెలిపారు.



పోలీసులు అదుపులో ఏఎన్‌ఎంలు

శివాలయంలో ప్రత్యేక పూజలు

కొడిపల్లి(నర్సాపూర్): మండల కేంద్రం కొడిపల్లిలోని శివాలయం, పోచమ్మదేవి ఆలయంలో విగ్రహ కళావరోహణ పూజల్లో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, సుజాత దంపతులు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. గురువారం రంగంపేట పీఠాధిపతి మాధవానంద సరస్వతీ స్వామి సమక్షంలో గ్రామ పురోహితులు రాజేశ్వరశర్మ పూజలు నిర్వహించారు. గ్రామంలోని శివాలయం శిథిలావస్థకు చేరగా, ఎమ్మెల్యే సొంత నిధులతో నూతన ఆలయం నిర్మాణంతో పాటు పోచమ్మదేవి ఆలయంలో నిర్మించగా, విగ్రహ కళావరోహణ పూజలు చేశారు. ఆలయాల్లో ప్రస్తుతం ఉన్నదేవతామూర్తుల విగ్రహాలను తొలగించారు. త్వరలో తిరిగి యంత్ర, విగ్రహ ప్రతిష్ఠ చేయనున్నారు. దీనికోసం ఆలయాల్లో అర్చకులు రాజేశ్వరశర్మ, సుమన్‌శర్మ, సృజన్‌శర్మ, చంద్రశేఖరశర్మ, భార్గవశర్మ గణపతి పూజ, వాస్తు పూజ, క్షేత్ర పాలక పూజ, నవగ్రహపూజ, అగోరహోమం, కళన్యాసం తదితర పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్‌చైర్మన్ చిన్నంరెడ్డి, నాయకులు శివాంజనేయులు, శ్రీధర్‌గుప్తా, సత్యనారాయణ, రాజుగుప్తా, చంద్రం, మోతిలాల్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణంలో జాగ్రత్తలు పాటించాలి

ఈఎంఆర్ఐ డీఎస్పీ చంద్రభాను

మనోహరాబాద్(తూప్రాన్): రోడ్డుపై ప్రయాణించేటప్పుడు పలు జాగ్రత్తలు పాటించాలని, రోడ్డు ప్రమాద బాధితులకు ప్రథమ చికిత్స చేయాలని ఈఎంఆర్ఐ డీఎస్పీ చంద్రభాను పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని శుభం గార్డెన్‌లో ఆటో డ్రైవర్లకు, స్థానికులు, ఐటీఐ, రంగాయపల్లి హైస్కూల్ విద్యార్థులకు రోడ్డు ప్రమాదంలో బాధితులకు ఎలా ప్రథమ చికిత్స చేయాలో తగిన సూచనలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తూప్రాన్ సీఐ శ్రీధర్, ఎస్ఐ సందీప్‌రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న పోలీసులు

తడి, పొడి చెత్త వేరుచేయాలి



అజ్జమర్రి పూడికతీత పనులు పరిశీలిస్తున్న ఎంపీడీఓ శశిప్రభ

చిలప్‌చెడ్(నర్సాపూర్): గ్రామాల్లో తడి, పొడి చెత్త వేరు చేయడంతో పాటు, డంప్‌యార్డుల్లో తప్పనిసరిగా తడి చెత్తతో వర్మీకంపోస్ట్ ఎరువు తయారుచేయాలని ఎంపీడీఓ శశిప్రభ అన్నారు. గురువారం ఆమె కలెక్టర్ ఆదేశాల మేరకు చిలప్‌చెడ్ మండలంలోని అజ్జమర్రి, శీలాంపల్లి, అంతారం, గ్రామాల్లో పలు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అజ్జమర్రి గ్రామంలో పూడికతీత పనులకు కూలీలు తక్కువ వస్తున్నారని, సుమారు 50 మంది కూలీలైన పనులకు హాజరు కావాలన్నారు. శీలాంపల్లిలో నర్సరీలో పనులు నెమ్మదిగా జరుగుతున్నయని, త్వరలో పాలిథిన్ కవర్లలో మట్టి నింపి, పనులు వేగవంతం చేయాలన్నారు. అంతారంలో తడి, పొడిచెత్త వేరు చేయాలన్నారు. ముఖ్యంగా ఈ వారంలో ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ శ్యాంకుమార్, టీఏ హన్మంతు, కార్యదర్శులు రవిశంకర్, ప్రశాంతి, భూమేశ్ తదితరులు పాల్గొన్నారు.

వృథాగా తాగునీరు

నర్సాపూర్: మిషన్ భగీరథ పైపులైన్‌కు రంధ్రం పడి, తాగునీరు వృథాగా పోతోంది. అయినా.. అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. పట్టణంలోని 7వ వార్డులో కాలువ గట్టు హనుమాన్ దేవాలయానికి వెళ్లే దారిలో కల్వర్టు సమీపంలో మిషన్ పైపులైన్‌కు రంధ్రం పడి, సుమారు 25 రోజుల నుంచి తాగునీరు లీకవుతుందని కాలనీవాసులు చెప్పారు. పైపులైన్ ధ్వంసమైన విషయాన్ని మున్సిపాలిటీ అధికారులకు చెప్పినా.. పట్టించుకోవడం లేదన్నారు. పైపులైన్ పగిలి తాగునీరు బయటకు వస్తుంది. కానీ పైపులైన్ ద్వారా నీరు సరఫరా నిలిచినప్పుడు బయటకు వచ్చిన నీరు మళ్లీ పైపు లోపలికి వెళ్తుంది. దీంతో తాగునీరు కలుషితమవుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పైపులైన్‌కు వెంటనే మరమ్మతులు చేయాలని కోరారు.



వీధిలో వృథాగా పోతున్న తాగునీరు

బగలాముఖి ప్రతిష్ఠోత్సవాల్లో దుబ్బాక ఎమ్మెల్యే

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రం శివ్వంపేటలో బగలాముఖి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు హాజరయ్యారు. గురువారం సాయంత్రం ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేను పూర్ణకుంభంతో ఆలయ పండితులు, నిర్వాహకులు స్వాగతం పలికారు. అనంతరం ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు వెంకటేశ్వర శర్మ, శివకుమార్ గౌడ్, జెడ్పీటీసీ పబ్బా మహేశ్‌గుప్తా, సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీధర్ యాదవ్, బీజేపీ నాయకులు మల్లేశ్‌గౌడ్, రమేశ్‌గౌడ్ తదితరులు ఉన్నారు.



అమ్మవారిని దర్శించుకుంటున్న దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు

దాతలు ముందుకు రావడం అభినందనీయం

మనోహరాబాద్(తూప్రాన్): ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి పరిశ్రమల దాతలు ముందుకు రావడం అభినందనీయమని సర్పంచ్ మహిపాల్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మనోహరాబాద్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల కోసం స్థానిక ఐసీఎంఎల్ ఐటీసీ పరిశ్రమ సీఎస్ఆర్ నిధులతో నిర్మించిన మరుగుదొడ్లను ఆయన ప్రారంభించారు. పరిశ్రమల యజమాన్యాలు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ముందుకు వచ్చిన దాతలు పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. ఈ సందర్భంగా పరిశ్రమ ప్రతినిధులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ లతావెంకట్‌గౌడ్, ఐటీసీ హెచ్‌ఆర్ మేనేజర్ సూర్యభగవాన్, ఫ్యాక్టరీ మేనేజర్ విజయకృష్ణ, శివనాగసాయి, హెచ్‌ఎం నర్సింలు, పీఎస్‌ఎస్ డైరెక్టర్ జావీద్‌పాషాపాల్గొన్నారు.



ఐటీసీ ప్రతినిధులను సన్మానిస్తున్న సర్పంచ్ మహిపాల్‌రెడ్డి.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



పెద్దశంకరంపేట(మెదక్): ఉపాధ్యాయులతో విద్యార్థులు

పెద్దశంకరంపేట(మెదక్): మండలంలోని మాడ్వెట్‌పల్లి గ్రామంలో గురువారం స్వయంపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎంగా పోషకళ, ఉపాధ్యాయులుగా హర్షిత, శివలీల, లావణ్య, శివాజీ, హరికాంత్, దుర్గేశ్, హరీశ్, నాగరాజు, యశ్వంత్‌లు వ్యవహరించారు. కార్యక్రమాన్ని కాంప్లెక్స్ హెచ్‌ఎం విజయ్‌కుమార్, హెచ్‌ఎం శ్రీకాంత్‌రెడ్డి, ఉపాధ్యాయులు నాగేందర్, రాజేంద్ర పర్యవేక్షించారు.



మనోహరాబాద్(తూప్రాన్): మండల కేంద్రంలో ఉపాధ్యాయులతో విద్యార్థులు

మనోహరాబాద్(తూప్రాన్): మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో స్వయం పాలన దినోత్సవాన్ని విద్యార్థులు నిర్వహించుకున్నారు. జెడ్పీ చైర్మన్‌గా మణికంఠరెడ్డి, డీఈఓగా తబ్రిజ్, డిప్యూటీ డీఈఓగా భవాని, ఎంఈఓగా గౌతమ్, హెచ్‌ఎంగా అర్చన, విధులు వ్యవహరించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులను హెచ్‌ఎం వెంకటస్వామి అందజేశారు.